## పిడుగు పాటుకు 70 గొర్రెలు మృతి




**ప్రజాపక్షం/సారంగాపూర్:** సారంగాపూర్ మండలం రాంసింగ్ తండాలో పిడుగు పాటుకు 70 గొర్రెలు మృతి చెందాయి.చౌహాన్ వినేష్ అనే వ్యక్తి గొర్రెలు మెపడానికి అడవిలోకి వెళ్లగా ఉరుములు,మెరుపులతో కూడిన వర్షం పడింది.అదే సమయంలో పిడుగు పడటంతో 70 గొర్రెలు మృతి చెందాయని బాధితుడు తెలిపాడు.మృతి చెందాయని బాధితుడు తెలిపాడు,మృతి చెందిన గొర్రెల విలువ దాదాపు రూ.10 లక్షలు ఉంటుందని తెలిపారు.ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నాడు.


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 18 అక్టోబరు, 2024 | పేజీలు :7


# ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### కలెక్టర్ అభిలాష్ అభినవ్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని మండలాల తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల్లో పెండింగ్ లో ఉన్న అన్ని రకాల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న జిల్లా ప్రజావాణి,సీఎం ప్రజావాణి,పౌర సేవల గుర్తింపు పత్రాలకు సంబంధించిన వివరాలను తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు.దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.దరఖాస్తుల పరిష్కరించిన తర్వాత దరఖాస్తుదారులు పరిష్కారానికి సంబంధించిన వివరాలను తెలియజేయాలన్నారు.ఒకవేళ దరఖాస్తును రిజెక్ట్ చేసినట్టయితే దానికి సంబంధించిన కారణాలను రిమార్కుల విభాగంలో పొందుపరచాలన్నారు.వివాదాస్పద అంశాలతో కూడుకున్న భూ సమస్యల పరిష్కార విషయంలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను పారదర్శకంగా పరిష్కరించాలని తెలిపారు.ప్రజలకు అందించే పౌర సేవల గుర్తింపు పాత్రల జారీలో ఆలస్యం చేయకూడన్నారు.కళ్యాణలక్ష్మి ,షాదీముభారక్ దరఖాస్తులను వెంట వెంటనే పరిశీలించాలన్నారు.ఇప్పటికే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని,త్వరలోనే అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని తెలిపారు.తహసీల్దార్లు వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) కిషోర్ కుమార్,డీఆర్ఓ భుజంగ్ రావ్,సీపీఓ జీవరత్నం,అన్ని మండలాల తహశీల్దార్లు,ఇతర అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక స్వావలంబన దిశగా మహిళా శక్తి



### కలెక్టర్ కుమార్ దీపక్...

**ప్రజాపక్షం/మంచిర్యాలటౌన్:** మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కృషి చేస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వివిధ వ్యాపార అంశాలలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని ఈ క్రమంలోనే జిల్లాలో క్యాంటీన్లు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ యూనిట్లను ఎంపిక చేసుకున్న లబ్దిదారులకు సెప్టెంబర్ 19 నుండి 28 వరకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం మరియు హాస్పిటాలిటి మేనేజ్‌మెంట్ హైదరాబాద్ లో అందించిన శిక్షణ పూర్తి చేసుకున్న వారికి గురువారం జిల్లాలో కలెక్టర్ సమావేశ భవనంలో ధృవపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకంలో అనేక అంశాలను పొందుపరిచి మహిళలకు అవకాశం కల్పించడంతో పాటు రుణ సదుపాయాన్ని కల్పిస్తు ప్రోత్సహిస్తుందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, డైరీ ఫార్మ్, కోళ్ళు, చేపల పెంపకం, మీ సేవతో పాటు వివిధ యూనిట్ల స్థాపన కొరకు అవకాశం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల యూనిట్లను ఎంపిక చేసుకున్న లక్షెట్టిపేటకు చెందిన జమున, హాజీపూర్‌కు చెందిన జ్యోతి, ఈవెంట్ మేనేజ్‌మెంట్‌ను ఎంపిక చేసుకున్న హాజీపూర్ మండలం గుడిపేటకు చెందిన ధనలక్ష్మి లకు ధృవపత్రాలు అందజేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### ఆసుపత్రులలో అవసరమైన పరికరాలకు

# ప్రతిపాదనలు రూపొందించాలి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లిప్రతినిధి:** రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆసుపత్రులలో అవసరమైన పరికరాలకు ప్రతిపాదనలు రూపొందించాలని, వాటిని మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లు, రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన పరికరాలు కల్పించాల్సిన సౌకర్యాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుత పెద్దపల్లి జిల్లాలో నూతనంగా మంజూరైన 18 ఆరోగ్య సబ్ సెంటర్ల నిర్మాణ పనులు ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఈఈ పంచాయతీరాజ్ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఉన్న పిహెచ్‌సిలు, సబ్ సెంటర్ల పరిధిలో రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన పరికరాలు, సామాగ్రి, మౌలిక వసతుల ప్రతిపాదనలు తయారు చేసి నివేదికను సమర్పించాలని, అవసరమైన నిధులను కేటాయించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వైద్యారోగ్య శాఖ అధికారికి సూచించారు. జిల్లాలో ఉన్న 18 పి.హెచ్.సిలకు గాను ఇప్పటి వరకు 8 పిహెచ్‌సిలు ఎన్‌క్యూఏ సర్టిఫికేషన్ పొందాయని, మిగిలిన పిహెచ్‌సిలు ఎన్‌క్యూఏ సర్టిఫికేషన్ పొందే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని, అదే విధంగా 3 ఆరోగ్య సబ్ సెంటర్ల ఉన్న ఎన్‌క్యూఏ సర్టిఫికేషన్ మరో 25 ఆరోగ్య సబ్ సెంటర్లకు వచ్చేలా చూడాలని, దీనికి పాటించాల్సిన అంశాలు, అవసరమైన సామాగ్రి, కల్పించాల్సిన మౌలిక సదుపాయాల పై సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, గిరీష్ బాబు, ప్రోగ్రాం అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# అప్పులు తగ్గుముఖం పట్టాయ్

**ప్రజాపక్షం/వేములవాడ :** వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలో ఆది శ్రీనివాస్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ పది నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన రుణాలు రూ.49618 కోట్లు. పాత ప్రభుత్వం తెచ్చిన అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించిన వడ్డీలు, కిస్తీలు రూ.56,440 కోట్లు. పదేండ్లుగా విధ్వంసమైన ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తొలి రోజు నుంచే ప్రయత్నాలు మొదలు పెట్టింది. గడిచిన పదేండ్లలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు రూ.7 లక్షల కోట్లు అప్పులు చేసింది. వాటికి ప్రతి నెలా చెల్లించాల్సిన వడ్డీలు, కిస్తీలే ప్రభుత్వానికి గుదిబండగా మారాయి. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు.. అంటే డిసెంబర్ నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం 49618 కోట్ల మార్కెట్ రుణాలు తీసుకుంది. అందులో నుంచి పాత ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీలకు 56440 కోట్లు రీపేమెంట్లు (అసలు, వడ్డీలు కలిపి కిస్తీలు) తిరిగి చెల్లింపులు చేసింది. అంటే ఈ



పది నెలల్లో కొత్త ప్రభుత్వం తెచ్చిన అప్పులు గత ప్రభుత్వం చేసిన అప్పుల కిస్తీలు, వడ్డీలకు కూడా సరి పోలేదు. అంతకు మించి తెలంగాణ ప్రజలపై ఉన్న రుణభారం తగ్గించేందుకు కొత్త ప్రభుత్వం ప్రయత్నించిన తీరు ఆర్థిక క్రమశిక్షణకు అద్దం పట్టింది. అప్పులు తీర్చటంతో పాటు ఈ పది నెలల్లోనే రాష్ట్ర ప్రభుత్వం 21881 కోట్ల క్యాపిటల్ ఎక్స్పెండిచర్ నమోదు చేసింది. ప్రజోపయోగమైన నిర్మాణాలకు, పనులకు మరో 21881 కోట్లు మూలధన వ్యయంగా ఖర్చు చేయటం గమనార్హం. వీటికి తోడు ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలు, కార్యక్రమాలకు భారీ మొత్తంలో నిధులు ఖర్చు చేసింది. రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ, రైతు భరోసా, చేయూత, ఎల్పీజీ సబ్సిడీ, మహాలక్ష్మి, గృహజ్యోతి, విద్యుత్ సబ్సిడీ, బియ్యం సబ్సిడీ, ఆర్టీసీ, కళ్యాణలక్ష్మి పథకాలకు రూ.54346 కోట్లు ఖర్చు చేసింది. గత ప్రభుత్వం తెచ్చిన అప్పులకు వడ్డీలు కలిపి తిరిగి చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సగటున ఒక రోజుకు రూ.181 కోట్లు ఖర్చు పెట్టింది. గత ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా చేసిన అప్పులకు వడ్డీలు, కిస్తీలను చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చినట్లు స్పష్టమవుతోంది. పదేండ్లలో రాష్ట్ర ఖజానాపై మోయలేనంతగా పెరిగిన రుణభారం తగ్గించేందుకు ప్రయత్నాలు చేసింది. గత ప్రభుత్వం చేసినట్లుగా ఇష్టారాజ్యంగా అప్పుల జోలికి వెళ్లకుండా నియంత్రణ పాటించింది. ప్రజా ప్రభుత్వంలో ఆడంబరాలకు పోకుండా ప్రభుత్వం ఉంది. బడ్జెట్ పరిమితులకు లోబడి మార్కెట్ రుణాలు తీసుకొని ప్రణాళిక ప్రణాళికేతర ఖర్చులకు సరిపడేలా సర్దుబాటు విధానం అనుసరించింది. గతంతో పోలిస్తే అప్పులు తగ్గుముఖం పట్టడం శుభసూచకం.అప్పులను నియంత్రించటంలో రాష్ట్ర ప్రభుత్వం విజయం సాధించిందని ఆయన అన్నారు.

## అకాల వర్షానికి తడిసిన ధాన్యం

**ప్రజాపక్షం/చందుర్తి :** చందుర్తి మండల కేంద్రంలో గురువారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి రోడ్లపై ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయ్యింది.



దీనితో ఆవేదన చెందిన రైతులు, ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారంభించాలని కోరుతున్నారు.వరి ధాన్యం కోతకు వచ్చిన సమయంలో ఇలా అకాల వర్షం కురవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.ఇంకా చాలా వరకు ధాన్యం కోతలు అవ్వలేదని రానున్న రోజుల్లో ఇలా వర్షం కురిస్తే పరిస్థితి ఎంటా అని బిక్కుబిక్కు మంటున్నారు.

## నూతన ఎంఎఓగా కమల్ల మహేష్

**ప్రజాపక్షం/ఎండపల్లి :** ఎండపల్లి మండల నూతన వ్యవసాయ అధికారిగా బాధ్యతలు చేపట్టిన కమల్ల మహేష్. గురువారం రోజున ఎండపల్లి మండల మొదటి రెగ్యులర్ మండల వ్యవసాయాధికారిగా బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సందీప్, మౌనిక, అలేఖ్య, రైతులు పాల్గొన్నారు.

## సియం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**ప్రజాపక్షం/వెల్గటూర్ :** ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని 106 మంది లబ్దిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు లబ్దిదారుల ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ప్రజాసంక్షేమమే పరమావధిగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మెరుగు మురళి గౌడ్, బొప్పు తిరుపతి, మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి రవి, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్‌పి పార్టీ మండల కమిటీల రద్దు

**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** వేములవాడ నియోజకవర్గంలోని బహుజన్ సమాజ్ పార్టీ అన్ని మండలాల కమిటీలను రద్దు చేస్తున్నట్లు వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు గసికంటి అరుణ్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ రాష్ట్ర



కమిటీ, జిల్లా కమిటీ ఆదేశాల మేరకు వేములవాడ నియోజకవర్గం లోని ప్రస్తుతం ఉన్న అన్ని మండలకమిటీలను రద్దు చేయడం జరిగిందని త్వరలో బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తల, సభ్యుల సహకారంతో సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు స్థానిక సంస్థల ఎలక్షన్లలో ప్రతి కార్యకర్త చురుకైన పాత్ర పోషించి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషిచేసి పార్టీని అగ్రభాగాన నిలబెట్టాలని కోరారు. మండల కమిటీల రద్దు ఆదేశాలు జారీ చేశారు నేటి నుండి అమలు పరుచడం జరుగుతుంది కావున నాయకులు గమనించగలరని అన్నారు. అక్టోబర్ 25 న వేములవాడ నియోజకవర్గంలో ముఖ్య నాయకుల, కార్యకర్తల సమీక్షా సమావేశం నిర్వహించి అదే రోజు అన్ని మండలాల కమిటీలు వేయడం జరుగుతుందని తెలిపారు.

## ఆపన్న హస్తం కోసం ఎదురు చూపులు

**ప్రజాపక్షం/ గొల్లపల్లి :** చిన్నారి వైద్యానికి ఆర్థిక సహాయం చేసి ప్రాణాలను కాపాడాలని అతని తల్లిదండ్రులు దాతల సాయం కోరుతున్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన కంచెర్ల సంతోష్ వర్షిణి దంపతులకు ఐదు నెలల క్రితం బాబు జన్మించాడు. బాబుకి ఈ మధ్య తీవ్రమైన జ్వరం రావడంతో తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకెళ్లగా జ్వరం మెదడుకు ఎక్కిందని వెంటనే చికిత్స చేయకుంటే ప్రాణాలకే ప్రమాదమని వైద్యులు చెప్పినారని వారు తెలిపారు. ఇప్పటికే చాలా ఖర్చు చేసినారు. బాబు వైద్యానికి రోజుకి 50వేల రూ.ల ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. కూలి పని చేస్తే



గానీ ఇల్లు గడవని పరిస్థితిలో ఉన్న తాము అంత ఖర్చు పెట్టలేక తమ బాబుని బతికించుకునేందుకు ఆ తల్లిదండ్రులు పడే బాధ అంతా ఇంత కాదు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండడంతో తమ చిన్నారిని బతికించుకునేందుకు ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారు. తమ బిడ్డ ప్రాణాలను నిలబెట్టాలని, ఆర్థిక సహాయం చేయాల్సిన దాతలు 9505043919 ఫోన్ పే నెంబర్‌లో సంప్రదించి తమ బిడ్డ ప్రాణాన్ని కాపాడాలని బాబు తండ్రి సంతోష్ వేడుకుంటున్నారు.

## పిడుగుపాటుతో కాలిపోయిన ఎలక్ట్రిక్ సామాన్లు

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:** కరీంనగర్‌లో గురువారం ఉదయం భారీ వర్షంతో పాటు పిడుగు పాట్లు సంభవించాయి. ఈ క్రమంలో కొన్ని ఇండ్లలో ఫ్యాన్లు, ఎలక్ట్రిక్ సామాన్లు కాలిపోయిన సంఘటనలు నెలకొన్నాయి. ఉదయం భారీ వర్షంతో రోడ్ల మీద ప్రజలు అవస్థలు పడ్డారు. ఎలక్ట్రిక్ సామాన్లు పాడవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆయా దుకాణాల్లో వాటిని బాగు చేసుకోవడానికి పాట్లు పడ్డారు.



## వరిధాన్యం పరిశీలన..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** ఆరుగాలం కష్టపడి పండించిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉంచగా అకాల వర్షానికి తడిసిముద్దయ్యాయి.రైతులను ఆదుకుంటామని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అద్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి తెలిపారు.గురువారం తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించారు.రైతులు అధైర్యపడవద్దని టార్పలిన్లు వెంట ఉంచుకోవాలని సూచించారు.కార్యక్రమంలో సింగిల్విండో చైర్మెన్ గుండారపు కృష్ణారెడ్డి,రైతులు ఉన్నారు.



## వాల్మీకి జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో గురువారం వాల్మీకి జయంతి వేడుకలను మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, వైస్ చైర్మన్ దేశిని స్వప్న కటి, సీనియర్ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్యల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రామాయనాన్ని రచించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. మున్సిపల్ మేనేజర్ జి.రాజిరెడ్డి, కౌన్సిలర్లు బొంగోని వీరన్న, బచ్చు శిశ శంకర్, ఎలగందుల స్వరూప శ్రీహరి, దేశిని రాధ సదానందం, పిట్టల శ్వేతా రమేష్, మొలుగూరి దిలీప్‌లతో పాటు మున్సిపల్ ఏఈ నరేష్, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్డి సంఘాల ఐక్యవేదిక కోఆర్డినేటర్‌గా వేణుగోపాల్

**ప్రజాపక్షం/రామడుగు:** మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన కోన్న వేణుగోపాల్‌రెడ్డికి తెలంగాణ రెడ్డి సంఘాల



ఐక్యవేదిక జిల్లా కమిటీలో కో ఆర్డినేటర్‌గా నియమిస్తూ రెడ్డి ఐక్యవేదిక అధ్యక్షుడు వంచ సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్‌రెడ్డిలు గురువారం నియామక పత్రాన్న అందజేశారు. ఈ సంధర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్‌గా నియామకానికి సహకరించిన కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ రెడ్డిల సంక్షేమం కోసం పేద రెడ్డిల అభ్యున్నతి కోసం కృషి చేస్తానన్నారు.

## కరపత్రం ఆవిష్కరణ

**ప్రజాపక్షం/జమ్మికుంట:** యాధాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో అక్టోబర్ చివరి వారంలో అత్యంత వైభవంగా జంబుద్వీవ మహా కవి చక్రవర్తి ఎర్ర ఉపాలి విగ్రహా ఆవిష్కరణను విజయవంతం చేయాలని టిజిపిఎ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సంబంధిత కరపత్రాన్ని ఆవిష్కరించారు.



ప్రజాస్వామ్య వాదులు, ప్రజా సంఘాలు, బహుజన మేధావులు, కళాసంఘాలు, మేధావులు, సాహితీవేత్తలు, కవులు, గాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎర్ర ఉపాలి కుమారుడు ఎర్ర సూర్య , ప్రముఖ బహుజన వాగ్గేయకారుడు మచ్చ దేవేందర్, ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షుడు రామంచ భరత్ తదితరులున్నారు.

## శ్రీ సరస్వతీ మాత యజ్ఞం

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కరీంనగర్‌లోని శ్రీ సరస్వతి శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో సరస్వతీ మాత యజ్ఞతం ఘనంగా



నిర్వహించారు. ప్రతి మాసం పౌర్ణమిన శ్రీ సరస్వతి శిశుమందిర్ హైస్కూల్‌లో యజ్ఞం ఉంటుందన్నారు. దేశం కోసం , ధర్మం కోసం, లోక కళ్యాణార్ధం నిర్వహించే యజ్ఞంలో ఎవరైనా పాల్గొనవచ్చని పాఠశాల ప్రధానచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు. ఈ యజ్ఞంలో డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్ స్వప్న దంపతులు యజ్ఞంలో పాల్గొనగా శంకర్ ఆర్యన్ యజ్ఞం గావించారు. పాఠశాల కార్యదర్శి కోల అన్నారెడ్డి, పుల్లల శ్యామ్, సమితి అధ్యక్షుడు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, సహ కార్యదర్శి కొండా గంగాధర్, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వర్‌రావు తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



**ప్రజాపక్షం/ఆర్మూర్:** మండలంలో నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటైన పల్లె (హరిపూర్) గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ బాధ్యుడు పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి ఆధ్వర్యంలో మహిళా కమ్యూనిటి భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన అధ్యక్షునిగా లక్కవత్రి రాజేందర్ అలియాస్ రామ్‌సన్, ఉపాధ్యక్షునిగా జోరిగె దర్మయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆది సంతోష్, కోశాధికారిగా కొంపల్లి భూమేష్ ఎన్నికయ్యారు. ఈసందర్భంగా సురకంటి చిన్నారెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడ్డ కమిటికి శాలువా కప్పి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న స్తానిక సంస్తల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నాయకున్ని గెలిపించుకోవాలని ఆయన సూచించారు. ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందేలా చూడాలని కమిటి సభ్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో చేపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, మాజీ ఎంపిటిసి ఎల్క రంజిత్, పల్లె విడిసి అధ్యక్షుడు సుంకపక రవి, ఏనుగుంటి లింబాద్రి గౌడ్, సర్దా గంగాధర్, చిన్న గంగాదర్, తోటపల్లి దేవరాజు, ఆది శ్రీను, కటికె లక్ష్మ ణ్, బోజేందర్, సాయా గౌడ్, మంగలి శ్రవణ్, వినోద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లారంలో వాల్మీకి జయంతి

**ప్రజాపక్షం/నందిపేట్:** నందిపేట్ మండలంలోని మల్లారం గ్రామ సమీపంలో నరసింహ స్వామి గుడి వద్ద మండల వాల్మీకి బోయ కులస్తులందరు గురువారం వాల్మీకి జయంతి జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పాలాభిషేకం జరిపి పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. వాల్మీకి గురించి పలువురు మాట్లాడారు. గజదొంగగా ఉంటు దారి దోపిడి చేసేవాడని, అలంటి వాడు రామాయణం రాసాడని, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, నర్సింలు, ప్రసాద్, రత్తయ్య, రవి, వెంకటేశ్వర్లు, చిరంజీవి, రమణయ్య, శ్రీను, వెంకట నర్సయ్య, మల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## జూదరులపై కేసు నమోదు

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ధర్పల్లి గ్రామశివారులో పేకాటాడుతున్నారన్న పక్కా సమాచారం మేరకు 9 మంది జూదరులను పట్టుకుని వారి వద్ద ఉన్న 9 చరవాణిలను నగదు రూ. 12040 ఆరు ద్విచక్ర వాహనాలు స్వాధీనపర్చుకుని కేసు నమోదు చేశామని ఎస్సై రామకృష్ణ తెలిపారు.

# రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వం



**ప్రజాపక్షం/బాన్సువాడ :** రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తుందని, రైతులు తాము పండించిన పంటలను కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం బాన్సువాడ మండలంలోని బుడిమి సొసైటీ పరిధిలో గల తాడుకోల్, బీర్కూర్ మండల కేంద్రంలో సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రాన్ని కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజుతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ పంటలను విక్రయించి ప్రభుత్వ మద్దతు దర పొందాలన్నారు. ప్రజా ప్రభుత్వంలో రైతులను ఆర్థికంగా వృద్ధి సాధించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణాళికతో ముందుకు వెళుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు గంగుల గంగారాం, మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఖలేక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అసద్ బిన్ మోసిన్, పిట్ల శ్రీధర్, ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, బీర్కూర్ మండల అధ్యక్షులు శంకర్, బీర్కూర్, బాన్సువాడ, బుడిమి సొసైటీ ఛైర్మన్లు గాంధీ, కృష్ణరెడ్డి, గంగుల గంగారాం, గోపాల్‌రెడ్డి, గుడల నగేష్, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ నార్ల సురేస్ గుప్తా, మాజీ ఎంపిపిలు రఘు, విజయ్ ప్రకాష్, నాయకులు ఏజాస్, హకీమ్, మాజీ సర్పంచ్ కుమ్మరి సాయిలు, డైరెక్టర్ సాయిలు, గౌస్, అందె రమేష్, సలీం, మాజీ సర్పంచ్ సానెపు గంగారాం, యామ రాములు, మాజీ ఉప సర్పంచ్ నబీ, వాహబ్, శంకర్, రమేష్, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జాయింట్ సెక్రటరీగా వెంకటరమణారెడ్డి



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘాల ఐక్యవేదిక జిల్లా కార్యవర్గ సమావేశం కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు వంచ సుదర్శన్‌రెడ్డి ఆద్వర్యంలో జిల్లా కమిటీని పూర్తిగా నియామకం చేశారు. జిల్లాలోని ఇల్లందకుంట మండలంలోని పాతర్లపల్లి గ్రామానికి చెందిన బైరెడ్డి రమణారెడ్డిని జిల్లా జాయింట్ సెక్రటరీగా, లక్ష్మాజిపల్లి గ్రామానికి చెందిన తాళ్లపాపిరెడ్డిని జిల్లా కార్యవర్గ సభ్యునిగా నియమించారు. ఈ సంధర్భంగా అందుకు సహకరించిన జిల్లా అధ్యక్షునికి వారు కృతజ్ఞతలు తెలియజేస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ బాబుసింగ్‌కు ఘన సత్కారం



**ప్రజాపక్షం/బాన్సువాడ :** బంజరుల పవిత్ర క్షేత్రం పౌరదేవి పుణ్యక్షేత్రంలో ఎమ్మెల్సీ పీఠాదిపతి బాబుసింగ్ మహారాజును గురువారం ఆలిండియా బంజారా శక్తిపీఠ్ ప్రధాన కార్యదర్శి, బంజారా సేవా సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు బద్యానాయక్ మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్సీని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల మహారాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజరా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్త పాడె మోసిన మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/పిట్లం:** జుక్కల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఆయన గురువారం మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చాకలి శంకర్ మరణించడంతో ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్న హన్మంత్‌షిండే శవయాత్రలో ఆయన పాడె మోశారు. అంతకుముందు మృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తపర్చడమే కాకుండా వారి కుటుంబానికి ధైర్యాన్నిచ్చారు. తాను అండగా ఉంటానని, దిగులు చెందవద్దన్నారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు అంత్యక్రియల్లో పిట్లం మండల అధ్యక్షుడు వాసరి రమేష్, వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచు నారాయణరెడ్డి, రాజిరెడ్డి, కార్యకర్తలు తదితరులున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులను గెలిపించండి




**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో విద్యావంతులను ఎన్నుకుని సమాజ అభివృద్ధికి ప్రతిఒక్క విద్యావంతుడు దోహదపడాలని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బండారి రాజ్‌కుమార్ అన్నారు. గురువారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చాలామందికి ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన లేదని, వారి కోసమే ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర మెదక్ జిల్లాల్లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామన్నారు. ఈ పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. తాను స్వాతంత్ర్యంగానే పోటీ చేస్తున్నానని ఆయన స్పష్టం తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే నిరుద్యోగ యువతకు అండగా నిలిచి ఉద్యోగ కల్పనకు కృషి చేస్తానని హామీ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అర్హులైన ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును ఎన్‌రోల్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాజ్యాం కల్పించిన ఓటు హక్కును విద్యావంతులు ఉపయోగించుకుని సమాజాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి నిస్వార్థంగా సేవలందించడం జరిగిందన్నారు. వైద్యరంగంలో గత 15 సంవత్సరాలుగా సేవలు గత రెండు మాసాలుగా ఉమ్మడి నాలుగు జిల్లాల్లో ఐదు లక్షల ఎన్‌రోల్‌మెంట్ లక్ష్యంగా జిల్లాల పర్యటన చేపట్టినట్లు ఇందులో భాగంగానే గురువారం జిల్లాకు రావటం జరిగిందన్నారు. ఇదే స్ఫూర్తితో రాజకీయంగా ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే ప్రజలకు మరింత సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. సమావేశంలో డాక్టర్ నరేష నిఖిల్, శేఖర్, సురేష్, వినీత్, నాయకులు పాల్గొన్నారు.

## కొనుగోలుకేంద్రం పరిశీలించిన ఏఓ



**ప్రజాపక్షం/బిచ్కుంద:** మద్నూర్ మార్కెట్ కమిటీలో ఏర్పాటు చేసిన సోయాబిన్ కొనుగోలుకేంద్రాన్ని మండల వ్యవసాయాధికారి రాజు సొసైటీ సీఈఓ బాబురావుతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఏఓ రాజు మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు పంటను తూకం చేయాలని సూచించారు. అన్ని గ్రామాల రైతులు ఒకేసారి సోయాబిన్ పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకురాకుండా గ్రామాల వారీగా తేదీలు ఇవ్వడం జరుగుతుందని, వారికి కేటాయించిన తేదీలలో మాత్రమే ధాన్యం కొనుగోలుకేంద్రానికి తీసుకురావాలన్నారు. కొనుగోలుకేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ఈకార్యక్రమంలో సీసైటీ సీఈఓ బాబురావు, ఏఈఓలు సౌమ్య, అనిల్, బాజన్న, రైతులు పాల్గొన్నారు.

## పోలీసు సంస్మరణ వారోత్సవాలు ప్రారంభం



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** విధి నిర్వహణలో భాగంగా పోలీసు సిబ్బంది తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేయటం జరిగిందని, వారి త్యాగం వల్లే నేడు శాంతియుత వాతావరణం నెలకొందని ప్రజలు కూడా శాంతియుతంగా ఉంటున్నారని వారి త్యాగాలను గుర్తు చేసుకోవటంలో భాగంగా రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు అక్టోబర్ 21 నుండి 31 వరకు పోలీసు సంస్మరణ వారోత్సవాలు నిర్వహించనున్నామని సీపీ కల్మేశ్వర్ సింగేనవార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కమీషనరేట్‌లోని నిజామాబాద్ ఆర్మూర్, బోధన్ డివిజనల్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్ పరిధిలలో అమరవీరుల దినోత్సవం, క్యాండిల్ ర్యాలీలు, ద్విచక్ర వాహనాలతో ర్యాలీలు, వ్యాసరచన పోటీలు ఫొటోగ్రఫీ, షార్ట్‌ఫిలీం పోటీలు ఉచిత రక్తదాన శిబిరం కార్యక్రమం, జాతీయ ఐక్యత దినోత్సవం, పోలీసు కళాబృందం పోలీసు బ్యాండు ద్వారా జనరద్దీ గల ప్రాంతాలలో కార్యక్రమాల నిర్వహణ అన్ని థియేటర్స్‌లో స్లైడ్స్ ద్వారా ప్రచారం కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందన్నారు.

## బైకును తప్పించబోయి ఆటో బోల్తా



**ప్రజాపక్షం/ధర్మపురి :** ముందుగా వెళ్తున్న బైక్ ప్రమాదవశాత్తు కింద పడిపోవడంతో వెనుక వస్తున్న ఆటో బైక్‌ను తప్పించబోయి అదుపు తప్పి బోల్తా పడగా ఒకరికి తీవ్రగాయాలు కాగా ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయి. మండలంలోని రాయపట్నం వద్ద గురువారం రాయపట్నం నుండి ధర్మపురికి వస్తున్న బైక్ ప్రమాదవశాత్తు పడిపోవడంతో వెనుక వస్తున్న ఆటో కింద పడిపోయిన బైక్‌ను తప్పించబోయి ఆటో అదుపు తప్పి బోల్తా పడగా లక్షెట్టిపేటకు చెందిన ఆటో డ్రైవర్ రఫీక్‌కు, బైక్ నడిపిస్తున్న నాగారం గ్రామానికి చెందిన వెంకటయ్యలకు తీవ్రగాయాల కాగా వారిని 108 అంబులెన్స్‌లో జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

**ప్రజాపక్షం/ముత్తారం :** మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కుల సాయి నానమ్మ జక్కుల రాంబాయి ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, అకోజు అశోక్,గడ్డం కుమార్ కొలిపాక శంకర్,బగ్గని శ్రీనివాస్,పందుల రాజ్ కుమార్,తన్నీరు రాజేశం, జంబోజు రగుణయ్య,మంథని కుమారస్వామి,అక్కపాక సమ్మయ్య,కట్ల శేఖర్,చింతం రాజేశం,గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక సంఖ్యలో బిజెపి సభ్యత్వ నమోదు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మున్సిపాలిటీలో బీజేపీ సభ్యత్వ నమోదు అధిక సంఖ్యలో చేసి విజయవంతరం చేయడం జరిగిందని సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి శాఖ అధ్యక్షులు కూకట్ల నాగరాజు తెలిపారు.సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్వర్యంలో పట్టణములోనీ పలు పోలింగ్ బూత్ లలో సభ్యత్వ నమోదు చేసిన లిస్ట్ ను బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ దుగ్యాల ప్రదీప్ కుమార్, అసెంబ్లీ సభ్యత్వ నమోదు ప్రముఖ్ పాల్సాని సంపత్ రావు లకు బిజెపి పెద్దపల్లి జిల్లా కార్యాలయంలో అందివ్వడం జరిగిందని నాగరాజు తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ లోని పలు పోలింగ్ బూత్ లలో వందకు పైగా జరిగిన బిజెపి సభ్యత్వాల లిస్ట్ ను అందించి 17పోలింగ్ బూత్ లలో అధిక సంఖ్యలో ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బిజెపి సభ్యత్వం నంబర్ 8800002024 తో సభ్యత్వం నమోదు చేసుకోవడం జరిగింది అని తెలిపారు . వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ తరుపున కార్యకర్తలు పోటీ చేసి అధిక సంఖ్యలో విజయం సాధించడంతో పాటు రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయాలని ఈ సందర్భంగా అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ దుగ్యాల ప్రదీప్ రావు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈకార్యక్రమములో సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి చిట్టవేణి సదయ్య పోలింగ్ బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలకేంద్రంలోని అచ్చంపేట్ సొసై టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చే సిన వరి ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని గురువారం నాడు నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలె మల్లికార్జున్ సొసైటీ చైర్మెన్ నర్సింహారెడ్డితో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలుకేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బిక్షపతి, సీఈఓ సంగమేశ్వర్‌గౌడ్, నాయకులు సత్యగౌడ్, రమేష్, మల్లేష్, రాము, రాజు, లింగాగౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ ఎపిఒగా శివకుమార్

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** ఉమ్మడి నిజాంసాగర్ మండల ఉపాధిహామీ ఏపీఓగా శివకుమార్ పదవీ భాద్యతలు స్వీకరించారు. గత 3 సంవత్సరాల నుండి పిట్లం ఏపీఓగా విధులు నిర్వహిస్తుండగా ఆయన బదిలీపై నిజాంసాగర్‌కు రావడం జరిగింది. నిజాంసాగర్ ఏపీఓగా విధులు నిర్వహించిన శ్రీనివాస్ సదాశివనగర్‌కు బదిలీపై వెళ్ళారు. నిజాంసాగర్ ఏపీఓగా శివకుమార్ ఇంచార్జీగా విధులు నిర్వహించనున్నారు.

# నిజాంసాగర్‌లో రివ్యూ సమావేశం



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం నాడు ఈజీఎస్ సిబ్బంది ఉపాధిహామీ పనులపై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాలలో ఇప్పటి వరకు జరిగిన ఉపాధిహామీ పనుల వివరాలు, త్వరలో చేపట్టబోయే పనుల గుర్తింపు తదితర అంశాలను గురించి చర్చించారు. అదేవిధంగా ఉపాధిహామీ ఏపీఓగా నూతనంగా భాద్యతలు చేపట్టిన శివకుమార్‌ను, బదిలీపై వెళ్తున్న శ్రీనివాసులును వారు శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**ప్రజాపక్షం/వెల్గటూర్ :** ప్రతి రైతు తమ పశువులకు తప్పకుండా గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారిణి డాక్టర్. శ్రీప్రియ అన్నారు. గురువారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో 344 పశువులకు(ఆవులు, గేదేలు, ఎడ్లు, లేగ దూడలు)లకు ఉచితంగా ప్రభుత్వం అందించే గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు మండల వెటర్నరీ డాక్టర్ శ్రీప్రియ తెలిపారు. ఈ కార్యక్రమంలో విఏ నాగరాజు, రామ్ కుమార్, నారాయణ, చంద్రయ్య, రామ్, నాయకులు రామ్‌దేని కోటయ్య, రాజయ్య, గంగాధర్, కొమురయ్య, వెంకటేష్, శంకరయ్య, రాయమల్లు, లచ్చయ్య, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వే ద్వారా షుగర్ వ్యాధిగ్రస్థుల వివరాలు సేకరించాలి



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** ఉమ్మడి నిజాంసాగర్ మండలంలోని అన్ని గ్రామాల్లో షుగర్ వ్యాదితో బాధపడుతున్న వారి వివరాలను ఇంటింటికి వెళ్ళి సేకరించాలని నిజాంసాగర్ మండల వైధ్యాధికారి రోహిత్‌కుమార్ సిబ్బందిని ఆదేశించారు. గురువారం నిజాంసాగర్ హెల్త్‌సెంటర్‌లో మండలంలోని ఆశా కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతీ ఆశ కార్యకర్త తమ పరిధిలోని గ్రామాలలో షుగర్, బీపీ వ్యాదితో బాధపడుతున్న వారి వివరాలు సేకరించి వారికి అవసరమగు మందులను పంపిణీ చేయాలన్నారు. అదేవిధంగా గర్భిణీల వివరాలను సైతం సేకరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్లు, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ జిఎం శివకుమార్ సేవలు మరువలేనివి



**ప్రజాపక్షం/రామగిరి :** మాజి జిఎం ఎస్.ఎన్ శివకుమార్ (ఎక్సప్లోరేషన్) సేవలు మరువలేనివని ఎస్.ఎం.ఎస్ ప్లాంట్ పీఓ నూక రమేష్ అన్నారు. మాజీ జిఎం శివకుమార్ ఇటివలమారణించగా గురువారంఎస్ ఎమ్ ఎస్ ప్లాంట్ లో నివాళులు అర్పించారు. ఇ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.గతం లో ఆయన ఇక్కడ చేసిన సేవలను ఎస్.ఏం.ఎస్ ప్లాంట్ పీ.ఓ నూక రమేష్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంఎస్ ప్లాంట్ మేనేజర్ శర్వానన్, అధికారులు, సిబ్బంది సంతోష్ రెడ్డి , మల్లేష్ కాంట్రాక్టర్ వీ.శ్రీనివాస్ రావు, పి .శ్రీనివాస్ రావు, ఐఎఫ్టియు యూనియన్ నాయకులు ఏ.వెంకన్న, బీ.అశోక్, కార్మికులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌జెండర్‌ను పెళ్లి చేసుకున్న యువకుడు



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ప్రేమించుకోవడానికి కులం, మతం అవసరం లేదు. పెళ్లికి ఆస్తులు, అంతస్తులు అవసరం లేదు. చివరకు జెండర్ కూడా అడ్డు కాదని నిరూపించాడు ఓ యువకుడు. ట్రాన్స్‌జెండర్‌ను వివాహం చేసుకుని, ఆమెకు కొత్త జీవితాన్ని ఇచ్చాడు. బాసటగా నిలిచాడు. సాధారణంగా ఓ అమ్మాయి అబ్బాయి పెళ్లి చేసుకుంటారు. కానీ ఈ మధ్య కొందరు అమ్మాయిలు, అమ్మాయిలనే, అబ్బాయిలు అబ్బాయిలనే పెళ్లి చేసుకుంటూ కొత్త ట్రెండ్ మొదలుపెట్టారు. సమాజానికి ఇదే కొంత విడ్డూరంగా ఉందంటే, ఇప్పుడు మరో కొత్త సాంప్రదాయం అమల్లోకి వస్తోంది. ఇప్పుడు యువకులు ఏకంగా ట్రాన్స్‌జెండర్లను కూడా పెళ్లి చేసుకుని సమాజానికి కొత్త సమాచారం ఇస్తున్నారు. జగిత్యాల జిల్లాలో గొల్లపల్లి మండలంలో ఆసక్తికర వివాహం జరిగింది. వివాహమే కాదు. దాని వెనుక రెండేళ్ల ప్రేమ కూడా ఉందండోయ్. మండలంలోని లక్ష్మిపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్, మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామానికి చెందిన ట్రాన్స్‌జెండర్ కరుణాంజలి వీరిద్దరు దూర బంధువులు కాగా, రెండు సంవత్సరాల పాటు సాగిన వీళ్ల ప్రేమప్రయాణం ఒకరినొకరు అర్థం చేసుకోవడంతో పెళ్లి వరకు చేరుకుంది. ఇద్దరు ప్రాణానికి ప్రాణంగా ప్రేమించుకోగా, పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. మునుపెన్నడు జరగని ఈ వివాహానికి ఎవరూ ఒప్పుకుంటారో లేరో తెలియకపోవడంతో మొదట కొంచెం ఆందోళన చెందినా, ఆ తరువాత ఒకరినొకరు ధైర్యం చెప్పుకున్నారు. వీళ్ల పెళ్లికి జిల్లా ట్రాన్స్‌జెండర్ల సంఘాన్ని ఆశ్రయించడంతో వాళ్లంతా మద్దతుగా నిలిచారు. ఇరు వర్గాల కుటుంబ సభ్యులతో మాట్లాడి పెళ్లికి ఒప్పించారు. ఇంకేముంది. లక్ష్మి పూర్ గ్రామంలో శ్రీ ముక్తేశ్వర స్వామి దేవాలయంలో వేద మంత్రాల సాక్షిగా మూడు ముళ్లు వేసి, ఏడు అడుగులతో బంధుమిత్రుల సమక్షంలో వివాహం చేసుకున్నారు. అనంతరం శ్రీనివాస్ కరుణాంజలి మాట్లాడుతూ వివాహబంధంతో ఒక్కటైన తాము ఆదర్శవంతంగా ముందుకు సాగుతామని, ఒకరికొకరం గౌరవించుకుంటూ కొత్త జీవితాన్ని ప్రారంభిస్తామని చెప్పారు.

# అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి దరఖాస్తులకు గడువు పొడిగింపు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థులకు ఉన్నత చదువులను అందించే ఆర్థిక సహాయానికి దరఖాస్తు చేసుకొనుటకు తేదీ: 291024 వరకు గడువు పొడిగించడం జరిగిందని పెద్దపెల్లి జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి తెలిపారు. అమెరికా, ఇంగ్లాండ్, స్విజర్లాండ్, కెనడా, న్యూజిలాండ్, సింగపూర్, సౌత్ కొరియా మొదలగు దేశాలలో ఉన్నత చదువులకు వెళ్ళవచ్చునని పేర్కొన్నారు. ఆసక్తిగల పెద్దపెల్లి జిల్లాలోని ఎస్సీ అభ్యర్థులుhttps://telangana epasscbbgov.in ద్వారా ఈనెల 29వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరనైనది.

# ఉపాధ్యాయ ఓటరు నమోదు కార్యక్రమం



**ప్రజాపక్షం/చందుర్తి :** పిఆర్‌టియు టీఎస్ ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఓటరు నమోదు కార్యక్రమాన్ని మండలంలోని సనుగుల ప్రభుత్వ పాఠశాలలో పిఆర్‌టియు చందుర్తి మండల శాఖ ప్రధాన కార్యదర్శులు పుప్పాల శ్రీనివాస్ చారి,కొడగంటి తిరుపతి ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్ మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఉపాధ్యాయుడు ఓటు నమోదు చేసుకొని పిఆర్‌టియు టీఎస్ అధికార అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటితో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మాడిశెట్టి మహేష్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉచిత కంటివైద్య శిబిరం



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గల లయన్స్ విజన్ సెంటర్/సవేరా ఆప్టికల్స్ లో లయన్స్ క్లబ్ విజన్ కేర్ ఆధ్వర్యంలో కార్యదర్శి మరియు అఫ్తాల్మిక్ ఆఫీసర్ Ln.అబ్దుల్ వాసే సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం అత్యాధునిక పరికరాలతో ప్రతి గురువారం విజయవంతంగా నిర్వహిస్తున్నామని క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320G ఐ స్క్రీనింగ్ క్యాంప్స్ డిస్ట్రిక్ట్ కమిటీ చైర్మన్ Ln.పూదరి దత్తాగౌడ్ తెలిపారు.కంటి శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి లయన్స్ క్లబ్ ఇంటర్నేషన్ 320G ఛార్టర్డ్ గవర్నర్ మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి వైస్ ఛైర్మన్ Ln.చిదుర సురేష్ సహకారంతో లయన్స్ కంటి ఆసుపత్రి రేకుర్తి కరీంనగర్ లో నిర్వహిస్తామన్నారు.

# రాజన్న ఆలయంలో క్షీర చంద్ర దర్శనం



**ప్రజాపక్షం /వేములవాడ :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ఆశ్వీజ శుద్ధ చతుర్దశి ఉపరి పూర్ణిమ సందర్భంగా స్వామి వారి నిశీపూజ ఆనంతరము రాత్రి 10.05 నుండి కోజాగరి పూర్ణిమ వ్రతం (మహాలక్ష్మి పూజ,క్షీర చంద్ర పూజ) సందర్భంగా అనంతరము శ్రీ లక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు కౌమోతి మహాలక్ష్మి వ్రతం నిర్వహించారు. అనంతరం క్షీర చంద్ర దర్శనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో దంపతులు భక్తులు పాల్గొన్నారు.

# కొమరంభీంకు ఘనంగా నివాలి

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్:** ఆదివాసి పోరాట యోధుడు అమరజీవి కొమరం భీమ్ 84వ వర్ధంతిని ఆదివాసి నాయక పోడు సంఘం ఆధ్వర్యంలో మండలంలోని లోలం గ్రామంలో జెండా ఆవిష్కరించి కోమురం భీమ్ కి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయక పోడు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకగారి భూమయ్య మాట్లాడుతూ కొమరం భీమ్ జల్, జంగల్, జమీన్ భూమి,బుక్తి విముక్తి కోసం, స్వేచ్ఛ సమానత్వం కోసం, స్వయం పరిపాలన కోసం, నిజాం నిరంకుశ సైన్యాలకు వ్యతిరేకంగా హోరాహోరీగా పోరాడి వీర మరణం పొంది నేటికీ 84 సంవత్సరాలు గడిచిపోయింది అయినా ఆదివాసీల బతుకుల్లో ఎటువంటి మార్పు రాకపోవడం చాలా బాధాకరం. ఆరోజు కొమరం భీం నిజాం నిరంకుశ సైన్యాలకు వ్యతిరేకంగా జల్,జంగల్,జమీన్ కోసం పోరాడితే నేడు స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచిపోయిన కూడా ఇప్పటికీ ఆదివాసీలు జల్, జంగల్ జమీన్ కోసం, చట్టాల అమలు కోసం, పోరాడవలసిన దౌర్భాగ్య పరిస్థితి నేడు ఉంది. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆదివాసి చట్టాలు, హక్కుల జీవోలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని ఆదివాసీలకు జల్, జంగల్, జమీన్ పై పూర్తి స్థాయి హక్కులు కల్పించాలని,ఆదివాసీలు కొమరం భీం పోరాట స్ఫూర్తితో పోరాడి తమ హక్కులు సాధించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కార్యదర్శి మంద మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షుడు జాన్ సత్య, నర్సయ్య, గోవిందుల మధు,సిరిగిరి ప్రకాష్, నరేష్, గోవిందుల మహేష్, మహేష్, రాములు, సంతోష్, చిన్నయ్య, మల్కన్న, గంగాన్న నవిన్, తదితరులు పాల్గొన్నారు.



## దుబ్బుల కొలుపు కళాకారుల సంఘం సమావేశం

**ప్రజాపక్షం/ సిర్పూర్ (టి) :** మారుమూల గ్రామాల్లోని దుబ్బుల కొలుపు కళాకారులను సంఘటిత పరచాలనే సంకల్పంతో రాష్ట్ర అధ్యక్షుడు జునగరి దుర్గయ్య ఆదేశం మేరకు గురువారం రోజున సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు భామిని రాజుకుమార్ హాజరై స్థానిక కళాకారులతో స్థానిక మండల కమిటిని ఏర్పాటు చేశారు. సిర్పూర్ టౌన్ మండల నూతన కమిటి అధ్యక్షుడు గా గిరుగుల చెందు, ఉపాధ్యాక్షులుగా నాగేష్, ప్రధాన కార్యదర్శిగా విలాస్, సహాయ కార్యదర్శిగా గిరుగుల శ్రావణ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మారుమూల గ్రామాల్లోని దుబ్బుల కొలుపు కళాకారులకు గుర్తిపంప లేకుండాప ఓయిందని, దుబ్బుల కొలుపు కళాకారులు చాలీ చాలని వేతనంతో బ్రతుకుతెరువు కోసం వ్యవసాయేతర అవసరాలకు కూలీలుగా బ్రతుకీడుస్తున్నారని, పేదరికంతో విలవిల లాడుతున్న మా దుబ్బుల కొలువు కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక దుబ్బుల కొలుపు కళాకారుల సంగం సభ్యులు గుబిడె రాజు, భీమయ్య, వగాడే సతీష్ కిషన్, భామిని వాగయ్య, హనుమంతు, పోచం, శంకర్, విఠల్ వినోద్, దండు, పాల్గొన్నారు.

## వాసవీక్లబ్స్ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్:** మంచిర్యాల వాసవిక్లబ్, వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక గోదావరితీరంలోని గౌతమేశ్వర ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. పౌర్ణమి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో ప్రతి నెల మాదిరిగానే గురువారం 17 జంటలతో సామూహికంగా సత్యనారాయణ స్వామి వ్రతాలను పండితులు గడియారం బాలాజీ శర్మ చేయించారు. ఈ సందర్భంగా దాత రంగ వాణి కృష్ణమూర్తి దంపతుల సహకారంతో వ్రతాలను నోచుకున్న వారితో పాటు భక్తులు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌతమేశ్వర ఆలయ పౌండర్ శ్రీదేవి గౌడ్, ప్రోగ్రాం ఛైర్మన్ పడకంటి శ్రీనివాస్, వాసవిక్లబ్ క్యాబినెట్ ట్రెజరర్ కేశెట్టి వంశీకృష్ణ, నకిరికొమ్మురి రాజేంద్రప్రసాద్, వాసవిక్లబ్, యూత్ క్లబ్ అధ్యక్షులు తోట ప్రవీణ్‌కుమార్, తాటిపల్లి సాయివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.




## వాల్మీకి జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/మందమర్రి:** మందమర్రి మున్సిపాలిటి కార్యాలయంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వాల్మీకి సంస్కృత సాహిత్యంలో గొప్ప పేరున్న మహాకవి అని ఈయనను సాంస్కృతిక భాషకు ఆదికవిగా గుర్తించారని శ్లోకం అనే ప్రక్రియను కనుగొని రామాయణము భారతీయ రాజ్యంలో అదికావ్యంగా సంసృతంలో రచించిన మహాకవిగా ప్రసిద్ధి చెందారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెలిగొండ వెంకటేశ్వర్లు, మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ ఎం. సుమతి, అసిస్టెంట్ ఇంజనీర్ అచ్యుత్ , ఇంచార్జి మున్సిపల్ మేనేజర్ కృష్ణ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్, సిస్టమ్ మేనేజర్ రిశీష, డిఇఒ నరహరి, సిబ్బంది పాల్గొన్నారు.



## స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వినతి

**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ :** కాగజ్‌నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లు (ఎస్‌పిఎం)లో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ గురువారం మిల్లు ముందు యువకులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిల్లు యాజమాన్యం స్థానిక స్థానికులకు ఉద్యోగాలు కల్పించకుండా మొండి వైఖరి చూపిస్తున్నందుకు నిరసన తెలుపుతున్నామని అన్నారు. సిర్పూర్ పేపర్ మిల్లులో స్థానికేతరులే ఎక్కువగా పనిచేస్తున్నారని, స్థానిక యువతకు ఉద్యోగాలవకావాలు కల్పించకపోవడంతో పెడదారిన పడుతున్నారని ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి తక్షణమే స్థానిక యువకులకు అర్హతను బట్టి ఉద్యగం కల్పించాలని కోరారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో మిల్లు పై ఒత్తిడి తీసుకొచ్చి ఉద్యమాలు చేస్తామని అన్నారు. అనంతరం మిల్లు జిఎం రమేష్‌కు, కాగజ్‌నగర్ డిఎస్‌పి రామానుజంలకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వనమాల రాము, పిరిసింగుల జయచందర్, పట్టణ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడలు ముఖ్యం

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్:** విద్యార్థి దశలో చదువు ఎంత ముఖ్యమో, క్రీడలు అంతే ముఖ్యమని ఫెన్సింగ్ అసోసియేషన్ ఫౌండర్ అండ్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ట్రెజరర్ కనపర్తి రమేష్, క్రీడా సమాఖ్య కార్యదర్శిలు చెరుకు ఫణి రాజా, బాబురావు అన్నారు. గురువారం శ్రీరాంపూర్ ప్రాంతం ప్రగతి మైదానంలోని సిఇఆర్ క్లబ్‌లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ అండ్ స్కూల్ గేమ్స్ క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఫెన్సింగ్ అండర్ 14,17,19 సంవత్సరాల బాల, బాలికల ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వారు మాట్లాడుతూ ఫెన్సింగ్ క్రీడలు 2002 సంవత్సరాలో ప్రారంభమయ్యాయని, 100 మంది క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్నారని పేర్కొన్నారు. క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, పర్టిఫికెట్లు పొందిన వారికి ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. చదువుతో పాటు క్రీడలలో రాణించాలని కోరారు. జిల్లాలో ఫెన్సింగ్ క్రీడా అభివృద్ధికి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవునూరి మహేష్, చెరుకు అనిల్ సీనియర్ క్రీడాకారులు వెంకటేష్, కిషోర్, రాజేందర్, కుమార్, దేవేందర్ పాల్గొన్నారు.



## కొమురంభీం విగ్రహానికి విశ్రాంత ఉద్యోగుల నివాళి

**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :** ఆదివాసి ఆత్మ గౌరవ ప్రతీక గొండు విప్లవ వీరుడు కొముం భీం 84వ వర్ధంతిని విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని డాడానగర్ చౌరస్తాలోని కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జయదేవ్ అబ్రహం, కార్యదర్శి శివప్రసాద్, బి నర్సయ్య, షేక్ మహబూబ్, కె. నర్సయ్య, కె. పురుషోత్తం, శివలింగం, దుర్గం ఇస్తారు, తదితరులు పాల్గొన్నారు.

## గంగాధర్ సేవలు మరువలేనివి..



**ప్రజాపక్షం/సోన్:** విద్యుత్ శాఖలో ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా మండలంలోని న్యూవెల్మల్,న్యూ బొప్పారం గ్రామాలలో మూడు సంవత్సరాలకు పైగా లైన్మెన్ గా తన బాధ్యతలు నిర్వర్తించిన భీర్కుల గంగాధర్ బదిలీపై మమడ మండల కేంద్రానికి వెళ్తున్నారు.వీరికి ఇరు గ్రామాల ప్రజలు శాలువ,పూలమాలతో గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు.బదిలీపై వచ్చిన రేకులపల్లి గంగాధర్ కు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ లైన్మెన్ గంగాధర్ సేవలు మరువలేనివని,నిరంతరం విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చేసేవాడని,వారి సేవలు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఇ విష్ణు,గౌతమ్ కుమార్,డి.నవీన్,బి.జి రెడ్డి,కె.నవీన్,వెంకయ్య,శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నూతనంగా నియమితులైన నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీంరెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి అభినందలను తెలిపిన నిర్మల్ జిల్లా ట్రస్మామా ఆధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్.ఈ సందర్భంగా రైతుల సమస్యలను పరిరక్షించి వారిని అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూట్ కమిటీ చైర్మన్ మొయినుద్దీన్,అంబేకర్ ప్రసాద్,అజర్ లు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థ సేవలు మరువలేనివి..

**ప్రజాపక్షం/లక్ష్మణచందా:** మండల కేంద్రానికి చెందిన గడ్చంద చిన్నవ్వ అనే కుటుంబానికి 15 వేల రూపాయల విలువ చేసే ఇస్త్రీ పెట్టె,బల్లను అందించడం జరిగింది.అదేవిధంగా మాచాపూర్ గ్రామానికి చెందిన గొర్రె మౌనిక అనే కుటుంబానికి కుట్టు మిషన్,దానికి సంబంధించిన సామాగ్రిని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్ పాల్గొని వరల్డ్ విజన్ స్వచ్ఛంద సంస్థ పేద వారి కుటుంబాల జీవనోపాధి కోసం అందిస్తున్న సహాయాన్ని కొనియాడుతూ స్వచ్ఛంద సంస్థ యొక్క సేవలు మరువలేనివని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ హనుమన్న ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్య కార్యకర్తల సమావేశం

**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ :** శ్రీరాంపూర్ ప్రాంతంలోని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ కార్యాలయంలో బిఎంఎస్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గురువారం ముఖ్య అతిథులుగా అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, జనరల్ సెక్రటరీ యతిపతి సారంగపాణి విచ్చేసి యూనియన్ కార్యకలాపాల గురించి చర్చించారు. యూనియన్ అభివృద్ధికై శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శి రాగం రాజేందర్, డివిజన్ సెక్రటరీలుగా గొల్ల మహేందర్, శాంతం సంపత్ లను నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఏరియా ఉపాధ్యాక్షులు నాతాడి శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గూడ శ్రీకాంత్ ట్రెజరర్, బొంపల్లి రమేష్, బోయిన మల్లయ్య, జల్లా తిరుపతి, గోళ్ల మహేందర్, రాజకుమార్, కిరణ్‌కుమార్, రమేష్, విజయ్ కుమార్, చంద్రశేఖర్, కలవైన స్వామి పాల్గొన్నారు.

# ఎల్ ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతంగా పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశిచారు.గురు వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎల్ఆర్ఎస్ పై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమా వేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లాలో ఇప్పటి వరకు పరిష్కరించిన ఎల్ఆర్ఎస్ దరఖా స్తులు,మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న దరఖా స్తుల వివరాలు అధికారులను అడిగి తెలుసుకు న్నారు.ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేసేందుకు వీలుగా ఎక్కువ లాగిన్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు.రెవెన్యూ,మున్సిపల్,నీటి పారుదల శాఖల అధికారులు,సమన్వ యంతో పని చేసి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించాలని ఆదేశించారు.అధికారుల బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించి దరఖా స్తుల పరిశీలన పారదర్శకంగా చేపట్టాలని సూచించారు.ఎప్పటికప్పుడు ఎల్ఆర్ఎస్ దర ఖాస్తుల పరిశీలనకు సంబంధించి వివరాలను నమోదు చేసి,అధికారులకు అందజేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,డీఆర్ఓ భుజంగ్ రావ్,నిర్మల్,బైంసా,ఖానా పూర్ మున్సిపల్ కమిషనర్లు రాజు,రాజేష్ కుమార్,మనోహర్‌లు డీపీఓ శ్రీనివాస్,రెవెన్యూ,ఇరిగే షన్,పట్టణ ప్రణాళిక అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవాళికి ఆదర్శం వాల్మీకి జీవితం..



**ప్రజాపక్షం/తానూర్:** మహర్షి వాల్మీకి జీవితం మానవాళికి ఆదర్శమని తానూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పందరి పేర్కొ న్నారు.గురువారం ముదిరాజ్ సంఘం కుల స్తుల ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కుటుంబ పోషణ కోసం వేటగాడిగా ఉన్న వాల్మీకి దొంగగా మారి దారి దోపిడీలు చేశారని,ఆ తర్వాత నరద మహాముని దివ్య ప్రదేశంతో కొన్ని సంవత్సరాలు ధ్యానంలో ఉన్నారన్నారు.ఆ తర్వాత రామాయణం కావ్యని రచించారని,మనిషిలో మర్పు వస్తే మహర్షిగా కాగలరని నిరూపించింది వాల్మీకి మహర్షి అని తెలిపారు.వాల్మీకి మహర్షి జీవితం మానవులకు ఆదర్శప్రాయ మని,ఆయన జీవితాన్ని ముందు తరాలకు తెలియజేయాలని,సూచించారు.ఈ కార్యక్ర మంలో ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు పూనోడ్ సాయినాథ్,అనిల్,సాయినాధ్,రామ్ హనుమాన్లు,తదితరులు పాల్గొన్నారు.

### కుంటాలలో



**ప్రజాపక్షం/కుంటాల :** మండలంలోని ఓలా గ్రామంలో బోయ సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలు వురు మాట్లాడుతూ.వాల్మికీ మహర్షి జీవిత మార్గదర్శకాలను మనం అనుసరించాలని ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ సంఘం అధ్యక్షుడు గిరాతి సాయన్న కోశాధి కారి రాసురి వెంకటరమణ, సంఘసభ్యులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** కలెక్టరేట్ సమావేశ మంది రంలో గురువారం జిల్లా వెనకబడిన తరగతుల శాఖ ఆధ్వ ర్యంలో వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) కిషోర్ కుమార్ పాల్గొని వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు జాతి గుర్తుంచు కునే రోజు,రామాయణాన్ని రచించింది ఒక బోయ కులా నికి చెందిన వాల్మీకి.మహర్షి ఇచ్చిన స్ఫూర్తి తో అనేక మంది రచయితలుగా,కవులుగా మారారని అన్నారు.రామాయణం,మహాభారతం సారాంశాలను ఈ తరం విద్యార్థులకు తెలియజేయాలనీ,ఇలాంటి గొప్ప వారి చరిత్రలను భవిషత్ తరాలకు అందించాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీని వాస్,ఎస్సీ సంక్షేమ అధికారి రాజేశ్వర్ గౌడ్,సిపిఓ జీవ రత్నం,డిఎస్ఓ కిరణ్ కుమార్,అధికారులు,సిబ్బంది,తదిత రులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులపై దృష్టి సారించాలి..



**ప్రజాపక్షం/కుంటాల:** గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల కల్పనపై అధికారులు దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు.గురువారం మండలంలోని కల్లూరు గ్రామంలో రైతు వేదికలో ఆయా గ్రామాల,మండలాల పంచాయతీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.పంచాయతీల్లో పారిశుద్ధ్య నివా రణ చర్యలు చేపట్టాలని సూచించారు.పంచాయతీకి ఆదాయ వనరులు సమకూర్చుకొని గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని అన్నారు.గ్రామపంచాయతీ రికా ర్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని,బోరు బావులకు విద్యుత్ మోటర్లను తొలగించి చేతిపంపులను బిగించాలని తెలిపారు.ప్రకృతి వనాలలో మొక్కలు ఎండిపోకుండా చర్యలు చేపట్టాలని,ముఖ్యంగా తడి,పొడి చెత్తలను సేక రించి వాటి ద్వారా సంపద కేంద్రాలను వృద్ధి చేయాలని సూచించారు.ఇంటి పనులను సకాలంలో వాసులు చేపట్టా లన్నారు.ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ సుదర్శన్ ,కుబీర్ ఎంపీవో మోహన్ సింగ్,సాల్ మాన్ రాజ్,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,కారోబర్లు పాల్గొన్నారు.

## 4వ రోజుకు చేరిన కాలేజీల బంద్..




**ప్రజాపక్షం/కుంటాల :** పెండింగ్ లో ఉన్న ఫీ రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం మండలంలోని కల్లూరు వాసవి కళాశాల ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్‌మెంట్ల ఆధ్వర్యంలో చేపట్టిన కళాశాలల బంద్ నాలుగవ రోజు కొనసాగు తుంది. నల్ల బ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ కు వినతి పత్రం ఇస్తూ నినాదాలు చేశారు. విద్యార్థులకు మూడేండ్ల నుంచి ఉపకార వేతనాలు రావడంలేదని, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో ఉద్యోగులకు కొన్ని నెలల నుంచి జీతభత్యాలు ఇవ్వలేకపోతున్నామని తెలి పారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీడీపీఎంఏ ఎగ్జిక్యూటివ్ సభ్యులు బోయ సాయిల, ప్రిన్సిపల్ గట్టుపల్లి శ్రీనివాస్, కరస్పాండెంట్ జానకిరామ్, అధ్యాపక బృందం, విద్యా ర్థులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**ప్రజాపక్షం /వేములవాడ రూరల్:** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వేముల వాడ ఎ.ఎస్.పి శేషాద్రిని రెడ్డి అన్నారు. బుధ వారం సాయంత్రం వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామంలోని ప్రధాన చౌరస్తా వద్ద మాదక ద్రవ్యాలు, గంజాయి వంటి మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడి యువత జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై దృష్టి సారించాలన్నారు. మత్తు పదార్థాలను మానేయలేని స్థితిలో ఉన్న వారిని తమ వద్దకు తీసుకురావాలని, మాన సిక నిపుణులతో అవగాహన కల్పిస్తామని అన్నారు. ప్రతీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కళాశా లల్లో గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామన్నారు. గంజాయి, మత్తు పదార్థాలకు అల వాటు పడి యువత బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నా, రవాణా చేస్తున్నా సంబంధిత పోలీస్‌స్టేష న్‌కు లేదా డయల్ 100కు సమాచారం అందించాల న్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ సీఐ శ్రీని వాస్, రూరల్ ఎస్సై మారుతి పోలీస్ సిబ్బంది గ్రామస్తులు యువత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## కొమరం భీమ్ 84వ వర్ధంతి..



**ప్రజాపక్షం/నేరడిగొండ:** జల్,జంగల్,జమీన్ అనే నినాదంతో తోటి గిరిజనులకు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నిరం తరం ఆదివాసి హక్కుల కోసం పోరాడిన పోరాటయోధుడు కొమురం భీం 84వ వర్ధంతి కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.ఎంపీడీవో కార్యాలయంలో కొమురం భీం చిత్రపటానికి ఎంపిడిఓ రాజు వీర్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది పూజ చేశారు.మండల కేంద్రంలోని కొమురం భీం విగ్రహం వద్ద ఆదివాసి సంఘాల నాయకులు,నివాళులర్పిం చారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు ప్రజాప్రతినిధులు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### జన్నారంలో

**ప్రజాపక్షం/జన్నారం :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొమురం భీం వర్ధంతి సందర్భంగా మండలంలోని ఇందనపల్లి కొమురం భీం చౌరస్తాలో ఉన్న కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముజాపర్ అలీఖాన్ మాట్లడుతూ ఆదివాసి ముద్దు బిడ్డ, గొప్ప పోరాట యోధుడు అని జల్ జంగిల్ జమిన్ కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి కొమురం భీం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షునితో పాటు టౌన్ ప్రెసిడెంట్ దుమల్ల రమేష్, పాక్స్ చైర్మన్ అల్లం రవి, మాజీ ఎఎంసి చైర్మన్ ముత్యం సతీష్, సీని యర్ నాయకులు ఇసాక్, ఎస్‌సిసెల్ అధ్యక్షులు ఇందయ్య, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, వెంకటరాజం, భూమన్న, లక్ష్మి నారాయణ, యువజన నాయకులు ప్రవీణ్, రాజన్న, పాల్గొన్నారు.

### తలమడుగులలో

**ప్రజాపక్షం/తలమడుగు :** తలమడుగు ఆదివాసీల స్వయం పాలన కోసం జల్,జంగల్,జమీన్ కోసం పోరాడిన గిరిజన ముద్దు బిడ్డ కొమురం భీం 84వ వర్ధంతిని గురువారం మండల కేంద్రంలో కుమ్రంభీం 84వ వర్దంతి నీ జరుపు కొని ఘనంగా నీవళు అర్పిం చరు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకుడు జ్ఞానేశ్వర్ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం కుమ్రంభీం వర్ధంతిని అధికారికంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని అలాగే ఆదివాసి చట్టాలను ఆదివాసీ ప్రాంతంలో అమలు చేయాలని పీసా 1/70 చట్టాలను పకడ్బం దీగా అమలు చేయాలని,ఆదివాసీ మహిళపై హత్యాచారం జరిపిన దుండగుడిని ఉరితియ్యలనీ,ఐటీడీఏ ద్వారా ఆదివాసీ నిరోద్యోగు లకు డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు కల్పించాలని,ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.అదేవిధంగా ఆదివాసి గిరిజన గ్రామాల కోసం నిధులు కేటాయించాలని కోరారు కార్యక్రమంలో తలమడుగు గ్రామ పటేల్ దూర్వా,దర్మూ,నీలగిరి అశోక్,కడే స్వామి,పద్మకర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ చంటి,నెతుల గంగన్న,నరేందర్,గోడం ప్రభా కర్,లింగన్న,ఆదివాసీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఖానాపూర్‌లో

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ నియోజకవర్గం జల్,జంగల్ జమిన్ కోసం ఆదివాసుల హక్కుల సాధనకై నిజాం పాలనకు వ్యతి రేకంగా పోరాడిన యోధుడు కుమ్రం భీం అని ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ అన్నారు.గురువారం ఉట్నూర్ మండలంలోని పేర్కా గూడ గ్రామంలో అదే విధంగా కేబి కాంప్లెక్స్ లోని కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,నిజాం పాలన వ్యతిరేఖ అటవీ హక్కుల సాధనకై నిరంతరం భీం పోరాడారన్నారు.పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు.ప్రతి ఒక్కరు భీంను ఆదర్శంగా తీసుకోని అయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,ఉపాధ్యాయలు,తదితరులు పాల్గొ న్నారు.

## కెనాల్ లో కొట్టుకెళ్తున్న దూడను కాపాడిన యువకుడు..

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** మనిషి కి మనిషే సహాయం చేయడానికి ఆలోచించే రోజులో నోరు లేని మూగజివన్నీ కాపాడి మానవత్వం చాటుకున్న యువకుడు,ఖానాపూర్ పట్టణంలో గల నిండా నీటితో ఉన్న సదార్మాట్ కెనాల్ లో పడి కొట్టుకొస్తున్న లేగా దూడను మదాసు మురళీ అనే యువకుడు పొలం గట్టు వద్ద కాలువ లో పడి కొట్టుకు వస్తున్న దూడను చూసిన రాజశేఖర్,ఆడేపు అక్షయ్ మిత్రుడు మురళికి తెలుపగ స్పందించి లేగడుదను కాలువలో దిగి ఒడ్డుకు చేర్చి కాపాడాడు.ఇది తెలిసిన కాలానివాసులు మురళిని అభినందిచారు.